# మృత్యోర్మృత్యుః

## పవని నిర్మల ప్రభావతి

మృత్యుంజయుడు గారిని ఇంటర్వ్యూ చే ఆ ఇంటర్వ్యూ వివరాలు ఫోటోలతో సహా మా పత్రికకు త్వరలో అందించ వలసిదిగా మా పత్రిక ఎడిటర్స్ బోర్డ్ నుంచి నాకు ఆదేశం అందింది. నాకిదెంతో ఆనందాన్ని కలిగించింది. ఈ మధ్య మృత్యుంజయుడి గారి గురించిన గుసగుసలు ప్రజా బాహుళ్యంలో వినవస్తున్నాయి. చిత్ర విచిత్ర వార్తలు వెలువడుతున్నాయి. విదేశీ పత్రికల వారికి కూడా ఈ వార్తలు అంది, వారు ఆయన్ని ఇంటర్వ్యూ చేసి తమ పత్రికలలో ఈ ప్రముఖ వార్తల ప్రచురించాలనే ఆసక్తితో వున్నట్లు, అందుకే గానూ కొందరు విదేశీ జర్నలిస్టులు భారత దేశం రానున్నట్లూ, అనధికార వార్తల కూడా అందుతున్నాయి,

"డియర్ కాశీనాథ్"

మన దేశంలోని ఈ విచిత్ర వ్యక్తిని గురించిన వివరాలు, విదేశీ పత్రికలలో చోటు చేసుకుని, ఆ వార్తలు పాతబడ్డాక మన దేశ పత్రికలలో ప్రచురింపడటం కంటె, ముందస్తుగా మనమే ఆయన్ని ఇంటర్వ్యూ చేసి—ఆవివరాలు మన పత్రికలో ప్రముఖంగా ప్రచురించి సంచలనం సృష్టిద్దాము. నీవు వీలైనంత త్వరగా బయల్దేరి వెళ్ళు" ఫోన్ చేశారు మా ఎడిటర్ గారు. భారతదేశంలో, చెప్పుకోదగిన దిన పత్రికలలో మాదీ ఒకటి కాబట్టి.

బయలేరాను. నాకా ప్రయాణం ఎంతో థ్రిల్లింగ్‌గావుంది, ప్రకాశం జిల్లాలోని ఓమారుమూల పల్లెలో మృత్యుంజయుడుగారుంటారన్న ఒక్క వివరం తప్ప మరేమీ నాకు తెలీదు. ఎక్కడి బొంబాయి? ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఎక్కడ? అయితేనేంగాక, నా మిత్రుడు నిరంజనరావు ఆ ప్రాంతంవాడే, ఎం.ఎస్‌సి. పాసైన అతగాడు, స్వంత వ్యవసాయం చూచుకుంటూ, మృత్యుంజయుడుగారుంటున్న గ్రామం సమీపంలోని మరో గ్రామంలోనే వుంటున్నాను కుటుంబంతో సహా. నిరంజనరావు హఠాత్తుగా నేనురావటం చూచి ఆశ్చర్యపోయారు.

"కబురు ... లేక పోయూనా? కానుకీ కుని ఒంగోలు స్టేషన్‌లో నిన్ను రిసీవ్ చేసుకుందునుగదా?" అన్నాడు ఆప్యాయంగా.

"కబురు చేసే సావకాశం లేదు. చాలా ముఖ్యమైన పని మీద వచ్చాను. పత్రికలు సంబంధించినది కాబట్టి, సాధ్యమైనంత రహస్యంగానే జరగాలి నాపని.... "అన్నాను ప్రాణమిత్రుడు కాబట్టి, వచ్చిన పనేమిటో తెలియ జేస్తూ"

"అలాగే గా కాశీ! ఇక్కడికి రెండు కిలో మీటర్ల దూరం వుంటుంది, ఆయనుండే గ్రామం. కారు వెళ్ళే సౌకర్యంలేదు. మోటార్ సైకిల్ మీద వెళ్ళు, త్రోవచూపటానికి మా పాలేరు వస్తాడు నీ వెంట." అన్నాడు.

మృత్యుంజయుడు గారుండే గ్రామానికి చేరుకున్నాను మోటార్ సైకిల్ మీద. వేసవి కాలంలో పూర్తిగా ఎండిపోయి ఇసుక బయల్పడ్తూ, వర్షాకాలంలో వరద వెల్లువలా ... ఓ ఏటి ఒడ్డున వుందా చిన్న గ్రామం. గ్రామం మధ్యగా, పూర్వకాలపు రాజభవనాల నమూనాలో కట్టబడిన రెండంతస్థులమేడే, మృత్యుంజయుడి గారి నివాసం. చుట్టూరా పెద్ద కాంపౌండ్ వాల్, ఎర్రరాయితో కట్టబడి, కోట గోడలా వుంది, పెద్దపెద్ద గేట్లుతో. గేటు దగ్గరగా ఔట్‌హౌస్‌వుంది. ఆ ఔట్‌హౌస్‌లో మృత్యుంజయుడి గారి ఫామిలీ డాక్టరుగారు, డాక్టర్ గోపీకృష్ణగారుంటారు. ఆయన ఆజన్మ బ్రహ్మచారి అట మృత్యుంజయుడు గార్ని ఎవరైనా కలుసుకోవాలనుకుంటే ముందస్తుగా డాక్టర్ గోపీకృష్ణ అనుమతి తీసుకోవాలని చెప్పాడు మా నిరంజనం. అలా డాక్టర్ గోపీకృష్ణ గారిని కలుసుకున్నాను, నా విజిటింగ్ కార్డిచ్చి, నేను వచ్చిన పని వివరించాను.

"చాలా సంతోషం నేను వారి ఫామిలీ డాక్టర్నే!" అన్నారు.

ఈరోజు వారితో ఇంటర్వ్యూ జరపటానికి అనుమతి వ్వగలరా?" అన్నాను.

"ఇస్తాను. కానీ మృత్యుంజయుడు గారి ... నాయుడు గోపాలు గారికి ఓ మోస్తరు జ్వరం వస్తే ... తో ...

ఆయనగారికి హై బి పి వుంది, షుగర్ కంప్లైంట్ వుంది. నాలుగైదుమార్లు మైల్డ్‌గా పెరాలిసిస్ స్ట్రోక్ వచ్చింది. నిన్నరాత్రి కూడా బి. పి. ఎంపరేచరూ వున్నాయి. జాగ్రత్తగా మందులు వాడుతున్నాను. మీరు ఎమోషనల్‌గా ఆయన గారిని మాట్లాడించకుండా, సాధ్యమైనంత నిదానంగా మీకవసమైన వివరాలు సేకరించండి. మిమ్మల్ని చూస్తుంటే, మీరు మృదుస్వభావంతో మీ పనులు పూర్తిచేసుకోగలరనే నమ్మకం కలిగింది నాకు!" అన్నాడు డాక్టర్. నాకు సంతోషం కలిగింది.

"మృత్యుంజయుడు గారిని గురించి మీకు తెలిసిన ఏదేనా విచిత్రంవుంటే చెప్పగలరా?... ఆహా! మీకేమీ అభ్యంతరం లేకపోతే, వారి ఫామిలీ డాక్టర్‌గా మీ ఫోటో, మీ అమూల్యాభిప్రాయాలూ కూడా ప్రచురిస్తాం!" అన్నాను.

"ఓ మిస్టరీ వుంది. అయితే ప్రచురించటం, మానటం, మీ ఇష్టాఇష్టాల మీద ఆధారపడి వుంది. మా తాతగారి, మా తండ్రిగారి అనుభవాలూ అలాగే వున్నాయి ఈ ఒక్క విషయంలో" డాక్టర్ కాస్సేపు ఆగాడు. నాకు కుతూహలం హెచ్చింది.

"అదేమిటో దయచేసి, చెప్పండి." అన్నాను.


"చాలా మార్లు ఆయనగారికి "ఇక జీవించరు" అన్న పరిస్థితి వచ్చేది. పల్స్‌పడిపోయేవి. హార్ట్ బీటింగ్ కూడా అతి ప్రమాదకర పరిస్థితిని సూచించేది.... ఇక ఆయనగారి అంతిమ యాత్రకు టైం వస్తోందనిపించేది. సరిగ్గా ఆ సమయంలో ఏమిటో అద్భుతం జరిగిపోయేది. నా వైద్య పరిజ్ఞానానికీ, మా తాత తండ్రుల వైద్యపరిజ్ఞానానికి, హేతువాదానికీ, దేనికీ- అంతు పట్టనంతటి మిస్టరీ అది...."

"ఈజిట్?"

"ఔను. ఆశ్చర్యంగా ఆయన కోలుకుంటారు. ఇలా లెక్కలేదన్ని మార్లు జరిగింది, అసలు వీరి పేరు మురహరిరావుగారట. ఇలా ఎన్నోమార్లు మృత్యువును జయించటం వల్ల, మృత్యుంజయరావుగా సరదాగా అనటం మొదలెట్టారట బంధువులు. ఆ పేరే స్థిరపడిపోయిందట, వారి వయసు.... ప్లీజ్! మీరు మూర్ఛపోకండి. రెండువందల ఇరవైరెండు"

"ఏమిటి? ఎన్నే!" "నిజంగా మూర్ఛ వచ్చినంత పనైంది. నేను బొంబాయిలో విన్నది. నూట ఎనభై, లేక తొంభై అని!

"నిజంగా! ఆ కాలపు డాక్యుమెంట్స్, జనన మరణ వివరాలు, దేశ విదేశ ప్రముఖులతో వారు జరపిన ఉత్తర ప్రత్యుత్తరాలు చేతివ్రాతలు చాల వున్నాయి వారవద్ద. అయితే దురదృష్టం- ఆయనగారు ఆంధ్ర దేశంలో పుట్టి పెరిగి, స్థిర పడడం వల్లా, ఆంధ్రులకు సహజంగా ఇలాటి విచిత్ర విషయాల్ని వెలుగులోకి తెచ్చి! దేశ విదేశాలలో చాటాలన్న


FILE

తపన లేక పోవటం వల్లా, పొరుగువా
పేరొస్తే. మనకేం జరుగుతుంది లెమ్మనే ని
ష్యం వల్ల, మనకంటే పొరుగువాడి కీ
్రాకి పోవటం ఇష్టంలేని జలసీ మనస్తత్వ
వల్లా, ఆయన గారు ఈ గ్రామానికి కూ
ఓ సాధారణ వ్యక్తిగా మిగిలిపోయారు.
అన్నాడు. ఉద్విగ్నంగా.

"మీరు రండి వారితో ఇంటర్వ్యూ జరి
సమయంలో మీరు వుండటం బావుంటుం
అన్నాను."

"నో....నో....ఆయన గారి దంతా దొర
పద్ధతి. ఆక్స్‌ఫర్డ్‌లో పట్టా పుచ్చుకున్నా
ఎవరేనా తనతో మాట్లాడ దల్చుకుంటే
తామిద్దరే వుండాలి నౌకరు కూడా అటు
రావటానికి వీల్లేదు. ప్రస్తుతం ఆ భవనం
వుంటున్నది, వారు. ఓ నౌకరు, తోటమా
ఓ వయసు మీరిన వంటావిడ. నేను నౌకరు
చెబుతాను. మిమ్మల్ని మేడ మీదకు పి
కెళతాడు...."అన్నాడు డాక్టర్.

విశాలమైన హాలులో, ఎత్తయిన మే
మెట్లు ఎక్కుతుండగా నాకో విధమైన కంప
కలిగింది. మా నిరంజనం మాటలు గుర్తుక
చ్చాయి." మృత్యుంజయడి గారి గురించి నా
తెలిసిన వివరాలలో. "అతి ముఖ్యమైనదొ
టుందిరా కాశీ! మృత్యుంజయుడుగారు తీవ్ర
గాజబ్బుపడి, ఆయన ఖాయంగా మరణిస్తార
డాక్టర్లు అంచనా తీసుకున్న సమయంలో
ఆయనగారి సన్నిహిత బంధువుల్లో ఒకరో
సన్నిహిత స్నేహితుల్లో ఒకరో తాప్పున మర
స్తారు. ఇది ప్రజల మూఢ నమ్మకమని నేన
చాలా మర్లు అనుకున్నాను. కొట్టి పా
శాను.... కానీ.... చూడగా చూడగా నా
అదేదో మిష్టరీగా తోస్తోంది. ఆ బంగళాలో
సుమారు ముప్పై ఎనిమిదిమంది జనాభా వుం
వారుట ఆయన బంధువులు.... ఒక్కోమా
ఆయనగారికి మృత్యువు వస్తుందను కున
పుడల్లా ఒక్కొకరు చొప్పున చనిపోయారంటా.
జనం.... ఏమిటో.... మ్మ లము-నమ్మకుం
వుండనూ లేము...." అన్నాడు.

"ఎస్ కమిన్ !" సింహ గర్జనలాటి స్వర
....ఒక్కసారిగా ఆలోచనలు ఎదిగిపోయాయి
గది కర్టన్ ఇవతలగావున్న నేను,ఆ పిలుపుతో
బాటు, గెంటబడ్డట్లు గదిలోకి వెళ్ళాను....

చాలా పెద్ద గది, విశాలమైన కిటికీల
చుట్టూరా పెద్ద పెద్ద పెయింటింగులుతో,ఘోర
కాలపు రాజరికపు గదుల్నే తలపింపజేస్తోంది
గది మధ్యలో బ్రహ్మాండమైన పందిరి మంచ
మీద మృత్యుంజయుడుగారు కూర్చొ
వున్నారు....ఆజానుబాహుడు, దబ్బ పం
లాటి శరీరచ్ఛాయ, బట్టతల, బాగా లోతై
కళ్ళు, పదునైన చూపులు! రెండు వంద
ఇరవై రెండేళ్ల వయసుగల వ్యక్తిని చూస్తున్నా
నన్న విచిత్రమైన సంభ్రమం నన్ను ఉక్కి
బిక్కిరి చేస్తోంది.

"మీరే కదా పి. కాశీనాథ్....?"

మారు ఆయనగారి కంఠస్వరం సౌమ్యంగానే
వున్నా, సింహం మృదువుగా పలకరించినట్లు
పలికింది.

"అవునండీ! ఈ ప్రాంతం ఓ పని మీద
వచ్చాను....మిమ్మల్నోమారు చూచి వెళ్దామని
ఆసక్తి కలిగింది. మీ ద్వారా గత చరిత్ర వి
వాల్ని, గత చరిత్ర విశేషాల్ని వింటాను
కుతూహలం కలిగింది. మిమ్మల్ని ఇంటర్వ్యూ
చేసి, మీరు అనుమతిస్తే, మీ అసాధారణ
సునీ, విగ్రహాన్ని, అశేష భారత ప్రజలకేగాక,
దేశ విదేశీయులకూ పరిచయం చేద్దామనే
శయంతో వచ్చాను; అంతే కాదు, ఈ వయ
లోనూ మీరింత ధృఢంగానూ,ఆరోగ్యంగా
వుండ గలగటంలోని అద్భుత రహస్యాన్ని
యువతరానికి అందించాలనే ఉబలాటం
తోంది. నాకీ క్షణంలో నేను పరిశోధించిన
పాటి అద్భుతాలలో, మీరు ప్రముఖులుగా
అనిపిస్తోంది!" అన్నాను వినయంగా.

ఆయనగారు నవ్వారు. ఎదురుగా
కుర్చీ చూపారు. కూర్చున్నాను. పెన్ను,
కాగితాలూ రెడీగా వుంచుకున్నాను....

"మీరు అనుమతించిన విషయాలే పత్రి
ప్రచురణార్థం ఇస్తాను. మీరు ఎలాటి స
చమూ లేకుండా నాకు మీ పూర్తి
ఇచ్చి! సహకరించగోరుతాను" అన్నాను
మరో మారు ఆయనగారు నవ్వారు....

"మీ ఆరోగ్యానికీ! ఆయుష్షుకూ మీరు
కుంటున్న జాగ్రత్త ఏమిటి?" అన్నాను.

ఆయన గారు నవ్వారు! "నథింగ్!"
లేవు. ఆకలేసినప్పుడు హాయిగా ఏది
పిస్తే అది చేయించుకు తింటాను. బోలెడం
ఆస్తి, ఆదాయమూ వుంది. చేసేం
న్నారు. నేను బ్రతికుంటే బాధపడేవారు
చనిపోతే ఏడ్చేవారుగా నీ ఎవరూ లేరు....
నా కెప్పుడూ నిశ్చింతే"!

"ఓ విచిత్రమైన విషయం విన్నాను.
చాలా మార్లు మృత్యువుతో ముఖాముఖి
పడ్డారనీ, ఆ పోరాటంలో ప్రతిసారీ మీరే
చారనీ ...." నా మాటలు పూర్తి కాకుండా
రూం ప్రతిధ్వనించేలా నవ్వారాయన.

"కరెక్ట్ ! మృత్యువు నన్ను చూసి
ముడిచి పారిపోయింది. పోతూనే
అహ్హహ్హా!" ఆ నవ్వు విచిత్రంగా ధ్వనించి

"కానీ....అలా వూరికే పారిపోవటంలే
ఆ మృత్యువు ప్రతిసారీ, మీ సన్నిహిత
వర్గంలో ని ఎవరినో ఒకరిని, లేదా మీ సన్నిహిత
స్నేహితులలో ఒక రినీ మింగిపోతోం
విన్నాను. ఇదీ నిజమేనా?" సంకోచిస్తూ
అడిగాను. క్షణకాలం ఆయనగారు నా
చూశారు. తన రహస్యమేదో,
బట్టబయలు చేస్తున్నట్లు జ్వలించాయి ఆ క
నా శరీరం క్షణకాలం జలదరించిందా
ధాటికి. నన్ను నేను సర్దుకోవటానికి అరక్ష
పట్టింది. "అవును !" అన్నారాయన ధృఢ
విజేత తాలూకు గర్వంలాటిదేదో ఆయన

ముఖంలో ప్రతిబింబించింది-

"అవునా? మీరు అలాగే భావిస్తున్నారా?
ప్రజలలో నాటుకుపోయిన మూఢనమ్మకం
కాకూడదా? అలా జరగటం కేవలం యాదృ
చ్ఛికమో, "కో-ఇన్సిడెన్స్" లాటిదో అని
భావించ కూడదా? ఇంత పెద్దవయసూ, జీవి
తానుభవమూ, లోకజ్ఞానమూ కలిగివున్నమీరు
కూడా, హేతువాదానికి ఏ మాత్రమూ సరిప
డని ఒకానొక మూఢనమ్మకంలో, మిమ్మల్ని
మీరు గొప్పగా అంచనా వేసుకోవటం కాదా
ఇది?" తీవ్రంగా అడిగాను.

నా వైపు పరిశీలనగా చూశారాయన ....
"వెల్ ! ఇంతటి నిర్మొహమాటం.... నీ ఆత్మ
విశ్వాసం, నాకు చాలా ముచ్చట కలిగిస్తు
న్నాయి .... చెబుతాను విను. హేతువాదా
లకూ, మరే వాదాలకూ అందని కొన్ని విచి
త్రాలెప్పుడూ వుంటాయి ప్రపంచ మంతటా !
ఉదాహరణకి నా వయసు. కొన్నిటిని అతీత
శక్తు లనే చెప్పుకోవాలి. వాటికి కారణాలు
వెదికి లాభంలేదు. ఎక్కడో జరిగే విషయాన్ని
ఇక్కణ్ణుంచే చెప్పగలడో వ్యక్తి. అది గుడ్డి
వాడి గురిలాగాక, నిజంగానే జరుగుతుంటుంది.
అదే అతీతశక్తి. కోటిమంది మనుషులలో ఏ
ఒక్కరికో మాత్రమే అలాటి దివ్యదృష్టి వుం
టుంది. అసాధారణ ధారణశక్తితో, కం
ప్యూటర్ కంటే వేగంగా, కరెక్టుగా లెక్కలు
చెప్పగల స్త్రీ పురుషుల్ని చూస్తున్నాం. అదేమి
టంటావు? ఓ అతీతశక్తి థియాలజిస్ట్ ఎందరో
నీరు పడే ప్రదేశాలు కరెక్టుగా గుర్తు పెట్టలేదు
చాలామర్లు .... కానీ ఒకానొక వ్యక్తి,
నడుముకు "వావిలి" పుల్లలు పొడుగ్గా కట్టు
కుని, ఆ పుల్లలు భూమిని తాకేలా నడుస్తాడు
అవి వాటంతటవే అదురుతాయి ఓ ప్రదేశంలో
ఆ అదురుడు ఆ ఒక్క వ్యక్తికే తెలుస్తుంది
అక్కడ బ్రహ్మాండమైన "జల" పడతుంది
దీనినే "ఇన్‌స్టింక్ట్" అంటారు. అది అందరికీ
తెలిసేదికాదు, నేర్చుకొనే విద్యకాదు. అనుక
రించగలిగేదకాదు. ఏ కారణాలకూ అందేదీ
కాదు .... అవన్నీ నమ్ముతున్నారు. చూస్తూనే
వున్నారు మీ కుర్రకారు. "ఆహా! ఏం అద్భు
తం అనీ, అతీతశక్తి"అని ఎందుకు నమ్మలేవు ?

"మరి అలాగే జరుగుతోందని మీకు రూఢిగా
తెలిసివుండీ, ఫలానా వ్యక్తి మీకు బదులుగా
మరణిస్తారని, తెలుస్తుందామీకు? అలా తెలిస్తే,
మీ స్వార్థం కోసం, మీకు రావలసిన మృత్యు
వును ఆ వ్యక్తి మీదకు ఉసిగొల్పి, మీరు శాశ్వ
తంగా చిరాయుపుగా వుండిపోయేందుకు సిద్ధ
పడుతున్నారా?" అన్నాను ఉద్వేగ్నంగా.

ఆయన్నగారు పకపక నవ్వారు. "అన్ని జీవ
రాసులకు మల్లేనే, నాకూ మృత్యు భయం
వుంది. నాకోసం మృత్యువు కూడా, నా డెబ్భైవ
ఏటి నుండీ, అంటే సుమారు నూటయాభై
రెండేళ్ళ నుండీ మహాపట్టుదలగా ప్రయత్ని
స్తోంది. కానీ, నా "విల్ పవర్ ..." లేదూ,
"సంకల్ప బలం" అదుంది చూశావూ, కుర్ర


కాశీనాథ్! అహ్హా హ్హా! మృత్యువు ఆటసా? నివ్వటం లేదు. "ఆయనగారు పకపక నవ్వారు. ఆ నవ్వు, దిగంతరాళాలనుండి ఏదో వి...మైన ప్రతి ధ్వనిలా వినిపించి, శరీరం రో...ంచి తమైందినాకు.

"నా కర్థం కావటం లేదు. ప్లీజ్! మరి కాస వివరించండి, మీ విల్ పవర్.... దా, సంకల్పబలం అనే మాటల్ని గురి...ని." అన్నాను.

"సింపుల్! నాకు బాగా జబ్బుచే...ంది. నాలోనుంచి ఓ అశరీరవాణి ఏదో చెబ...ంది నీకు మృత్యువు రాబోతోంది! "జాగ్రత్త!" అని - వెంటనే నా శరీరమూ, మ...సూ, మెదడూ.... అన్నీ "అలర్ట్" అయిపో...యి. నాకు చిన్నతనం నుంచీ మృత్యువంటే ...విధమైన కుతూహలం వుండేది. ఎందరో ...మను షులు, చనిపోతున్న టైంలో దగ్గరుండి, ...ఎలా ప్రాణం పోతుందో? ఏం జరుగుతుంది" ...పరి శీలించటం నాకు హాబీగా వుండేది. ఓ ...గారు ఫ్రాన్స్‌లోని "...లెటన్" చూశాను నా స్నేహితుడొకడు ...గిలెటన్ నిర్వహించే అధికారిగా వుండేవాడు.... అతగాడి అనవ...తో, తెగి పడిన ఓతలను, జుత్తుపట్టుక ఆడిస్తు అడిగాను "మరణ బాధను వివరించగలవా? ఎలా వుందిప్పుడు?" అని. ఆ తల పలక లేదు. కళ్లు మాత్రం ఓ సెకెను నా వేపు జాలిగా చూ...యి. ఆ కళ్ళలో అంతః...తమే కన్నీరు ...దో లేక, మొండెమం..., తలవేరయ్యాక, ...వరి పూరిగా వేరవు వరాలు పనిచేస్తూ, ...రు పొంగిందో, నాకర్థమవలేదు కానీ, మరు...కెన్ లో ఆ కళ్లు మూతలుపడి పోయాయి. అలా అలా ప్రపంచమంతటా తిరిగాను, వీలైనన్ని మర ణాలు చూశాను. వాటిలో కొన్ని స్వాభా...మైనవీ, మరికొన్ని అస్వాభావికమైన హత...యా, ఆత్మహత్యలూ కూడా వున్నాయి. ఎ...డా మృత్యు రహస్యం ఏమిటో బోధపడలేదు. మన దేశంతో మా రెండవ ప్రపంచయుద్ధపు కారు ఘా లలో, రంగూన్‌లో వున్నాను నేను.... లక...ాది, వేలాదిమృతకళేబరాలమధ్య తిరుగాడా...... మృత్యువుకు సరైన జవాబు దొరక...దు. మృతువు గురించిన పరిశోధనలు శాస్త్ర...లు ఎలుకల మీదా, ఉడతలమీదా, కుక్కల...దా, అనాథలైన మనుషుల మీదా నిర్వహిస్తు...ంటే, దగ్గరుండి చూశాను. ఉహుఁ! అంతా ...గం పగమే తేల్చేది.... మృత్యువంటే భయంపో...యు, దాని అంతేదో తెల్సుకుందామనే ప...దల పెరిగింది...." ఆయనగారికళ్లు అగ్ని గో...ళ్లా జ్వలిస్తున్నాయి.... మృత్యురూపం ఏదో తన కథ వివరిస్తున్నట్లుంది. నాకెందుకో ...గది మృత్యు శీతలచ్ఛాయ ఆవరించుకున్నట్లు తోచింది.

"ఇంతకూ మీ విల్ పవర్?" అ...న్నను మరో గ్లాసు మంచినీళ్లు తాగుతూ.

"అదే చెబుతాను....నాలో మృత్యు...చ్చ రిక .... తుఫాన్ వాతావరణం పెచ్చ...కలా



వినిపించగానే, నా మెదడు నా సన్ని...తుల మీద ...ం దీకరింపబడుతుంది. నేను ...డు మార్లు పెళ్ళిళ్లు చేసుకున్నాను. ...గ్గురు భార్యలూ చనిపోయారు....

"మీ విల్ పవర్‌తోనా?" భయం... అరిచాను.

ఆయనగారు పకపక నవ్వారు. "...దు.... కాదు! పుట్టినే! జబ్బులుచేసి, ప్రసవ... కష్ట మయీ... అలా! అంచేత నాకు, నా ...లలు, నా కుటుంబం అంటూ లేరు! ఈ ...ంలో, నాఅన్నగారి కుటుంబమూ, ఆయనగా...పద్నా లుగురు బిడ్డలూ, వారి సంసారాలూ, ...మర తంపరగా వుండేవి... ఎంచేతో నా ...లాటి భాగ్యం లేకపోయిందనీ, నా ఆస్తి ...అంతా తినేస్తారని... లోలోపల దావానల లాంటి బాధ బయల్దేరింది.... నాకు ఏదైనా పెద్ద జబ్బు రాగానేనా బంధువులంతా, నేను చనిపోతానని ఆదుర్దాపడేవారు.... అప్పుడే నా మెదడు చురుగ్గా కేంద్రీకృతమైపోతుంది.. నా ఆలోచనలన్నీ.... నా బంధువుల...ని ఓ వ్యక్తిమీద కేంద్రీకరింపబడిపోతాయి.... అది ఎంత పవర్‌ఫుల్‌గా వుంటాయో నీకు ...నుభూతికి అందదు కాశీ! "ప్లెగ్" పెట్టే ...ంలో ప్లెగ్ రాపిడికి, కరెంటుమంట వస్తుం...కొక్క సారి, గమనించావా.... అలాటి లక్ష... కోట్ల మంట- ఓ...సారి, నా ఆలోచనల చివర ప్రారంభమై ఆ వ్యక్తిని తాకుతుంది... నాలో ఉద్భవించిన ఆ మంట ధాటికి, నన్నావ...ంచిన మృత్యువు గజగజలాడిపోయి.... నా ఆలోచన చివరకు సాగిపోయి.... ఆ వ్యక్తిని ...టు వేస్తుంది.... అంతే! నేను కోలుకుంటాను. డాక్టర్ నివ్వెరపోతాడు.... అవతలి వ్యక్తి మరణం తాలూకు రోదనలతో బంగళా ప్రతి ధ్వనిస్తుంది.... అహ్హా హ్హా!" అందాకా ...బుతూ కూర్చునివున్న ఆయనగారు... గది...నా ముందుగా పచార్లు ప్రారంభించారు... నాకు వింతలోకంలో వున్నట్లనిపిస్తోంది...

"మృత్యువుతో ఇంత పరిచయం కలిగాక. మీకు సాధికారంగా దాని స్వరూప స్వభావాలు వర్ణించగలరా? అలా మరొకళ్ళ మీదికి దానిని పంపేటప్పుడు మీక్కలిగే అనుభూతులేమిటో చెప్పగలరా." నిజంగా! నాకీసంకి, ఓ నర రూప రాక్షసుడితో ఇంటర్వ్యూ జరుపుతున్న అనుభూతి ఏర్పడింది....మొండి ధైర్యం వచ్చేసింది....

"మృత్యువును వర్ణించటానికే ముందీ....? ముందస్తుగా, సుదూర తీరాల నుండి అతిశీతల వాయువు.... నరనరాన్నీ గడ్డ కట్టించేదిలా, శరీరాన్నీ మెదడునూ ఆక్రమించటం మొదలౌతుంది. దాని వెనువెంటనే కటిక చీకటి వలయాలు, తెరలు తెరలుగా దాడి ప్రారంభిస్తాయి.... కటిక చీకటి గుహలోనికి త్రోయబడుతున్నట్లూ! గాలి స్తంభించి పోయి ఊపిరి ఆడనట్టూ! సర్వేంద్రియాలను ఎవరో కర్కశంగా నొక్కి వేస్తున్నట్లూ...."

"స్టాప్! ప్లీజ్ ఆపండి....ఇక చెప్పొద్దు.... నెర్వగా అరిచాను....ఆయన నావేపు చూచి ఎగతాళిగా నవ్వి! నా భుజం చరిచాడు. "మృత్యువు వర్ణనే భయం పుట్టిస్తోందా? మృత్యుంజయునితో పరిచయమూ, ఇంటర్వ్యూ మజాకా అనుకున్నావా?"

"పోనీండి! మీకు గావలసిన మృత్యువును మరొకళ్ళ మీదకు మరలించటం! అమాయకులని, మృత్యువుకు ఎరవేయటం, మీకు పాపం అనిపించలేదూ?" జుగుప్స అణుచుకుంటూ అడిగాను....

"పాపమా? ఏమో! నాకెప్పుడూ "పాపభీతి" అన్నది అనుభూతిలోకి రాలేదు....ఓ వరుస క్రమంలో! నా అన్న కుటుంబాన్ని అంతటినీ ఒకొక్కరుగా మరణించటాన్ని.... చూశాను....అందరి కర్మ క్రతువులూ కుటుంబ పెద్దగా నిర్వహించాను....నేను చనిపోతానని ఆదుర్దాపడిన వారూ! నేను చనిపోవాలని కోరుకున్న వారూ! నేను ఖాయంగా ఈ మారు చస్తానని పందేలు కాసిన వారూ, నా మృత్యు కరాళ దంష్ట్రల మధ్య అతి "కామ్"గానూ, అతి "కూల్"గానూ తమ మరణం ఎందుకు, ఎలా వస్తోందో తెలుసుకొనే టైం కూడా లేనంతటి హడావుడిలో చనిపోయారు....నాకు ఓ హాయి అనుభూతిలోకి వస్తోంది....నాకు మల్లే నే

నా అన్న కుటుంబమూ ఎవరూలేరు.... నా అన్న కూడాలేడు.... నేనొక్కడినే.... ఈ ఆ ఇలా అనుభవిస్తూ.... చుట్టు ప్రక్కల గ్రామాలలో జరుగుతున్న జరగనున్న మృత్యువుల కూడా సాక్షీభూతంగా నిలచివున్నాను... అహ్హహ్హా !"

మృత్యువుకి ప్రతిబింబంగా వున్న ఈ వ్యక్తి వివరాలవల్ల ప్రజాబాహుళ్యానికి నేనివ్వగల సందేశం ఏమిటి? నమ్మ శక్యం కాని విషయాల్ని సమన్వయపరచి, సమర్థించటం ఎలా? దేశవిదేశాలలో ఈ విషయమై చెలరేగే వాదవివాదాలకు ఏ ఆధారాలు చూపాలి...?

"ఇప్పుడూ నా ఆరోగ్యం బాగాలేదు కాశీ! హై బి పి..., షుగరూ... నిన్న రాత్రి మైల్డ్ పెరాలిసిస్ స్ట్రోక్ వచ్చింది... డాక్టర్ గోపీకృష్ణ, కాస్త కంగారు పడ్డాడుకూడా... ఈ తెల్లవారుజామున... నాకు మృత్యువు పిలుపు వినిపించింది!" ఆయన పచార్లు మానేసి, స్థిరంగా నావేపుచూస్తూ అన్నాడు. ఈమారు ఆ చూపులలో నిజంగా ఏదో కరెంట్ షాక్ లాంటిది తోచింది నాకు, నా గుండె ఒక్కసారి గతుక్కుమని సర్దుకుంది... అంతలోనే నా వివేకం మేల్కొంది. గంటన్నరగా.... ఈయనగారితో చేస్తున్న మృత్యువు చర్చ తాలూకు జలదరింపు కావచ్చు అది!

"మరి ఈమారు మృత్యువును ఎవరిమీదకు కేంద్రీకరించబోతున్నారు.... మీ బంధువులూ, సన్నిహితులూ ఎవరు మిగిలి లేరు? నిజంగా మీకా శక్తి వుందో లేదో, మీరు ఇందాకా చెప్పినదంతా, ఒకానొక భ్రమ తాలూకు విశ్లేషణో.... తేల్చుకోనిది నేను ఈ గ్రామప్రాంతం వదలి వెళ్ళనుగాక వెళ్ళను.." దృఢంగా అన్నాను. నాలో నాకే ఎన్నో ప్రశ్నలు.... సమాజానికీ, దేశానికీ ఏవిధంగానూ తన అంతులేని వయసును ఉపయోగకారిగా చేయకపోగా, పైగా అపకారిగా తయారౌతున్నానని సగర్వంగా చెప్పుకుంటున్న ఈ మృత్యుంజయుడి అంతేమిటో.... చూడాలి.... నా ఆశయమే ఫలిస్తే, ఇంటర్వ్యూ ప్రచురణతోబాటు ఈ నరరూప రాక్షసుడి, అతీతశక్తికి ప్రతీగా, వీణ్ణి ఎలాగో ఓలా మరణింపజేయాలి. తప్పదు...

"అలాగా! చివరిక్షణంలో నువ్వే తెల్సుకుంటావు, నాకు తెలివి తప్పే పరిస్థితిరానీ!" అన్నారాయన దృఢంగా నావేపు చూస్తూ.

"ఈ పోచుకోలు కబుర్లు నేను నమ్మను.... శక్తివుంటే, మీరు మీ మృత్యువును నామీదకు మరల్చండి చూద్దాం!" సవాలుగా అన్నాను..,

"నువ్వా! అహ్హహ్హా! నువ్వా!" ఆయన రెండు నిముషాలు గుక్కపట్టినట్లు అన్నాడు.. నవ్వాపుకుంటో "నిన్నుచూస్తే ముచ్చటేస్తోంది!" అన్నారు.

"అవును నేనే! ఇంతవరకూ మీతో జరిపిన ఈ ఇంటర్వ్యూలో అభ్యంతరకరమైన వేవి తొలగించమంటారో చెప్పండి. అవి తొలగించి, వ్రాసి మా ఎడిటర్ గారికి పంపేస్తాను. సాయంత్రం వస్తాను... రేపువస్తాను... ఇలా మీరేవో తేల్చుకోనేవరకూ ఇక్కడే వుంటాను. మా ఎడిటర్ గారికి ఈ విషయమై వ్రాసి, మీ మరణమో, నా మృత్యువో ఏది జరిగినా, అన్ని ప్రముఖ పత్రికలలో బాక్స్ కట్టి.. ప్రచురించమని కోరుతాను." ఆవేశంగా లేచి నిల్చున్నాను...

'వెల్!' అన్నాడాయన జ్వలిస్తున్న కళ్ళతో.... మరునిముషంలో, బాధతో గిలగిలలాడుతూ మంచం మీద పొర్లసాగాడు.

గబగబకిందకు పరుగెత్తుకువచ్చి, నౌకర్ని పంపి, డాక్టరుగారిని పిలిపించాను.... ఇద్దరం మేడమీదకు వెళ్లాం. మృత్యుంజయుడు గారు చాలా ఆయాసపడ్తున్నారు.... కళ్లు విప్పి నన్ను తీవ్రంగా చూస్తున్నారు మధ్యమధ్యలో. డాక్టర్ గారు స్టెత్ పక్కన పెట్టి, నన్నురూము బయటకి పిల్చుకువస్తూ రహస్యంగా అన్నారు. "కండిషన్ ఈజ్ టూ బాడ్? ముసలాడు ఈమారు బతికిబట్టకట్టేది అసంభవం."

"నిజంగా?" ఆశ్చర్యంగా అన్నాను....

"నిజమండీ బాబూ! అసలే హై బి పి ల వున్నాడా? బహుశా మీతో ఇంటర్వ్యూలో ఉద్విగ్న పడివుండవచ్చు.... ఈ రాత్రిగడ గొప్పే!"

"అలా అయితే, నేను మా ఫ్రెండు ఇంటి వెళ్ళి, మరలా ఇక్కడున్నట్లుగావచ్చేస్తాను... నాకిదంతా థ్రిల్లింగా వుంది!"

"అలాగే! నేనిలాగే కనిపెట్టుకుక్కూర్చుని వుంటాను.... డాక్టర్, నౌకరూ, ఆయన గారి గదిలోకి వెళ్ళారు. నేను మోటర్ సైకిల్ మీద, నిరంజనరావింటికి వచ్చేశాను, ఒక్క గంటలో నిరంజనరావుకి నాతాలూకు కాగితాలన్నీ ఇచ్చేసి, పోస్ట్ చేయమని చెప్పి, అన్నం తిన్నాననిపించి, శరవేగంతో మోటర్ సైకిల్ మీద మృత్యుంజయుడు గారి భవనం చేరుకున్నాను.... వస్తూవస్తూ నా వెంట జేబులో తెచ్చిన "పవర్ ఫుల్ విషం" పొట్లం తడిమి చూచుకున్నాను.... నాకిదేం మీ పాపం అనిపించటంలేదు.... మోసం అనిపించటం లేదు. నేనో, ఆయనో.... ఒకరమే మిగలాలి" అది ఆయనగారు చెబుతున్న విల్ పవరో.... నా బుర్ర పవరో.... నేను రూంలోకి వెళ్ళేసరికి... మృత్యుంజయుడు గారు స్పృహలేనట్లు పడివున్నారు బెడ్ మీద, డాక్టర్ గోపీకృష్ణ ఆదుర్దాగా వున్నారు. నౌకర్లు పనులు చేసుకుంటున్నారు యాంత్రికంగానూ, ఆందోళనగానూ.

"ఎలా వుంది?" ఆదుర్దాగా అడిగాను....

"మీరు వెళ్ళినప్పటి కంటే పరిస్థితి అధ్వాన్నంగా వుంది....అయితే ఓ సుగుణం....ఇంకా మనుషుల్ని గుర్తించే స్థితి కోల్పోలేదు...."

"దట్సాల్"

బెడ్ మీదకు వంగి, ఆయన ముఖానికి దురుగా నా ముఖంపెట్టి అన్నాను. "నేను కాశీనాథ్‌ను, గుర్తున్నానా? మీ విల్ పవర్ పరుచేయటానికి వచ్చాను."

ఆయనగారి కళ్ళు అంతటి నీరసంలోనూ తళుక్కున మెరిశాయి.... చిరునవ్వు పెదాల చివరవరకూ పాకింది... తలాడించలేకపోయినా గుర్తించానన్నట్లు కళ్లెగరేశారు.

"ఓ నిముషం దగ్గరే వుండండి. దాహం అన్నట్లు సైగచేస్తే, ఈ గ్లూకోజ్ వాటర్ కొద్దిగా నోట్లో పొయ్యండి.... అర్జంటుగా బాత్ రూంకెళ్ళాలి.... ఓ రెండు నిముషాల్లో వచ్చేస్తాను...." అన్నాడు డాక్టర్ గోపీకృష్ణ టేబిల్ మీద గాజుగ్లాసులో కలిపివుంచిన గ్లూకోజ్ వాటర్ నాకు చూపుతూ.

"అలాగే!" నా బుర్ర చురుగ్గా పనిచేసింది. విషం పొట్లం విప్పి గ్లాసులో కలిపేశాను.

"మృత్యుంజయుడు గారూ! ఈ మారు మృత్యువును తప్పించుకోవటం మీకూ, మీ విల్ పవర్ కూ కూడా సాధ్యం కాదండీ! రెండు వందల ఇరవై రెండేళ్ళ మీ నిరర్థకమైన వయస్సు, ఇంకా పొడిగించటం అనవసరం.... అసాధ్యం...." నా మనసులో అలా అనుకున్నాను. పైకి మాత్రం చాలా మృదువుగా అడిగాను "మంచినీళ్లు తాగండి....గ్లూకోజ్ వాటర్.. నీరసం తగ్గుతుంది,...." గ్లాసు ఆయన నోటివద్ద వంచబోతూ అన్నాను.

గ్లాసు మెల్లిగా పక్కకి తోస్తూ.... నంగిగా అన్నాడాయన. "ఇప్పుడొద్దు.... ఇందాకే తాగాను.... ఐదు నిముషాలు ఆగి.... తాగుతాను...."

"అలాగే!" గ్లాసు టేబిల్ మీదుంచి! జాగ్రత్తగా మూతపెట్టాను. "ఐదునిముషాలయ్యాక ఆ ఛాన్స్ నేనే తీసుకుంటాను," అనుకున్నాను కసిగా.... మెట్లదగ్గర ఏదో కేకలు! గొడవ వినిపించింది.... ఆశ్చర్యంగా రూం బయటికి వచ్చాను. డాక్టరు గోపీకృష్ణ కంగారుగా వచ్చాడు. "ఆనౌకరు వెధవ కాస్తా మెట్లమీద జారిపడ్డాడండీ! కాలు మడత పడింది. బెణికిందో ఫ్రాక్చరయిందో చూసి, ఫస్టెయిడ్ చెయ్యాలి! ఏమిటో! గొప్పవారిదగ్గర నౌకరీలు గొప్ప బాధలతో నిండివుంటాయెప్పుడూ!" అంటూనే రూంలోకి వెళ్ళారు.... "ఈయనగారికిక్కాస్తా నిద్ర పట్టినట్లుంది.... గ్లూకోజ్‌వాటర్ తాగలేదా ఆయన? పోన్లెండి. నాకు నీరసం అనిపిస్తోందేమిటో!"

నేను వారించేలోగా, గబుక్కున గ్లాసులోని గ్లూకోజ్ వాటర్, ఒక్క గుక్కలో తాగేశాడు గోపీకృష్ణ!

మరుక్షణంలో.... నా వేపు గుడ్లుమిటకరించి చూస్తున్న వాడిలా....బయటికివస్తున్న కను గుడ్లతో... "వ్వాట్....నాకేమౌతోంది?" అంటూనే నేల మీద పడిపోయాడు డాక్టర్ గోపీకృష్ణ!

"కాశీనాథ్! దాహం! కాసినిన్ని మంచి నీళ్ళిస్తావూ!"

మృత్యుంజయుడి గారి గొంతుక ఆ మృత్యుశీతలచ్ఛాయలో నుంచి.... దిగంతాల కవతలి నుండి ప్రతిధ్వనిస్తున్న మృత్యువు పిలుపులా ప్రతిధ్వనించింది! ✱